# మక్తల్‌లో 77.13 శాతం

- 2,42,254 మంది ఓటర్లకు గానూ 1,86,860 ఓట్ల పోలింగ్
- ఓటేసిన 92,719 మంది మహిళలు, 94,140మంది పురుషులు



ఓటు హక్కు వినియోగించుకునేందుకు మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద క్యూలో ఉన్న ఓటర్లు

మక్తల్ టౌన్, డిసెంబర్ 1: మక్తల్ నియోజకవర్గంలో గురువారం అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలోని మక్తల, మగనూర్, ఊట్కూర్, నర్వ, మండలాలతో పాటు నారాయణపేట జిల్లాలోని మరికల్, ధన్వాడ మండలాలలోని కొన్ని గ్రామాలు అలాగే వనపర్తి జిల్లాలోని ఆత్మకూర్, అమరచింత మండలాలు కలిపి మొత్తం 284 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మక్తల్ నియోజకవర్గంలో 2,42,254 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,86,860 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**మండలాల వారీగా పోలింగ్ ..**

ఊట్కూరు మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల్లో 16,811మంది పురు షులు,16, 737మంది మహిళలు ఓటు హక్కు వినియోగించు కోగా 75.78శాతం పోలింగ్ నమోదయ్యింది, అమరచింత మండలంలో 26 పోలింగ్ కేంద్రాల్లో, 9,205 మంది పురుషులు, 9,230మంది మహిళలు ఓటు హక్కు వినియోగించు కోగా 81.78శాతం పోలింగ్ నమోదయ్యింది, ఆత్మకూరు మండలంలో 35 పోలింగ్ కేంద్రాల్లో 12,267 మంది పురుషులు, 11,890 మహిళలు, ఇతరులు ఒకరితో కలిపి మొత్తం 24,158 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 79.04 శాతం పోలింగ్ నమోదయ్యింది, కృష్ణ మండలంలో 29 పోలింగ్ కేంద్రాల్లో 7,839 మంది పురుషులు, 791 మహిళలు ఓటు హక్కు వినియోగించుకోగా 71.65 శాతం, మాగనూరు మండలంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 7,841 మంది పురుషులు, 7,823 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోగా 82.01శాతం, మక్తల్ మండలంలో 74 పోలింగ్ కేంద్రాల్లో 24,573 మంది పురుషులు, 23,781 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా 74.02 శాతం, నర్వ మండలంలో 31 పోలింగ్ కేంద్రాల్లో 11,305 మంది పురుషులు, 11,058 మహిళలు ఓటు హక్కు వినియోగించుకోగా 80.39శాతం, మరికల్ మండలంలో 9 పోలింగ్ కేంద్రాల్లో 3,465 మంది పురుషులు, 3,450 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా 79.38శాతం , మదనపురం మండలంలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో 834 మంది పురుషులు, 849 మంది మహిళలు ఓటుహక్కు వినియోగించుకోగా 86.09 శాతం పోలింగ్ నమోదయ్యిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,42,254 మంది ఓటర్లకు గాను 1,86 ,860 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.13శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరిగాయని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న జీహెచ్ఎం అనిల్ గౌడ్

మక్తల్ టౌన్, డిసెంబర్ 1: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం అనిల్ గౌడ్ మాట్లాడుతూ సర్కార్ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా దుస్తులు, పాఠ్యా, నోటుపుస్తకాలు మధ్యాహ్న భోజనంతో పాటు ఇప్పుడు అల్పాహారం అందిస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో ఎన్నికలు ప్రశాంతం

- ఎస్సై జగన్‌మోహన్



ఎస్సై జగన్‌మోహన్

అమరచింత, డిసెంబర్ 1 : మండలంలో ప్రజలు, రాజకీయనాయకుల సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో జరిగిన కొన్ని ఘటనలను దృష్టిలో పెట్టుకొని ఎస్పీ రక్షితామూర్తి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరి గేందుకు పోలీసులకు సహకరించిన మండల ప్రజలు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఆత్మకూర్ సీఐ కేఎస్ రత్నం సూచనల మేరకు కొత్తకోట ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, తమ సిబ్బందితో కలిసి వివిధ గ్రామాల్లో ఎన్నికల బందోబస్తు నిర్వహించారని తెలిపారు.

## చెత్తను తరలించాలి

అమరచింత, డిసెంబర్ 1 : పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సిబ్బందిచే డ్రైనేజీల్లో తొలగించిన చెత్తను అక్కడి నుంచి తరలించాలని ఆయా వార్డుల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలోని ఆరు, ఏడు వార్డుల్లోని డ్రైనేజీలో పక్షం రోజుల కిందట చెత్త ను తొలగించిన సిబ్బంది అక్కడే వదిలివేయడంతో కోళ్లు, కుక్కలు ప్ర తి రోజూ ఆచెత్తను చిందరవందరగా చేయడంతో రోడ్లపై దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని తొలగించిన చెత్తను తమ సిబ్బందితో తరలించాలని ఆయా కాలనీలవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏ ఊర్లో.. ఎన్ని ఓట్లు..

- మండలం వ్యాప్తంగా 79.04శాతం
- అత్యధికంగా మోట్లంపల్లిలో 88.48శాతం
- అత్యల్పంగా ఆత్మకూరులోని 216పోలింగ్ బూత్‌లో



ఆత్మకూరులో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు(ఫైల్)

ఆత్మకూరు, డిసెంబర్ 1: 2023అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. మండలం వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మండలం వ్యాప్తంగా 30,563 ఓట్లు ఉండగా 79.04 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో 81.56 శాతం నమోదుకాగా ఈ ఏడాది ఓటింగ్ 2 శాతం తగ్గింది. ఇదిలా ఉండగా ఏ గ్రామం లో ఎన్ని ఓట్లు పడ్డాయని పరిశీలిస్తే మూలమల్ల 1932 ఓట్లకు గానూ 1577 పోల్ కా గా 81.62 శాతం నమోదైంది. జూరాలలో 1906కు గానూ 1595ఓట్లు పోల్ కాగా 83.06 శాతం నమోదైంది. గుంటిపల్లిలో 929ఓట్లకు గానూ 812 పోల్ కాగా 87.41 నమోదైంది. మోట్లంపల్లిలో 1459కు గానూ 1291 పోల్‌కాగా 88.48 నమోదైంది. ఆరెపల్లిలో 1984కు గానూ 1655 పోల్‌కాగా 83.41 నమోదైంది. కత్తెపల్లిలో 1213కు గానూ 1021 పోల్‌కాగా 84.17 నమోదైంది. తూంపల్లిలో 622కు గానూ 545 పోల్‌కాగా 87.62 నమోదైంది. వీరరాఘవపూర్ లో 355కు గానూ 299 పోల్‌కాగా 84.23 నమోదైంది. రేచింతలో 1660కు గానూ 1305 కాగా 78.61శాతం నమోదైంది. తి ప్పంపల్లిలో 2514కు గానూ 1867 పోల్‌కా గా 74.26శాతం నమోదైంది. దేవరపల్లిలో 1108కు గానూ 968 పోల్‌కాగా 87.36 న మోదైంది. మేడెపల్లిలో 954కుగానూ 819 పోల్‌కాగా 85.85శాతం నమోదైంది. 11,194ఓట్లకు గానూ 8069 ఓట్లు పోల్ కాగా 72.08శాతం నమోదైంది. బాలకిష్టాపూర్ లో 1250కుగానూ 1046 పోల్ కాగా 83.68 నమోదైంది. పిన్నెంచెర్లలో 1483కు గానూ 1289 పోల్‌కాగా 86.09శాతం న మోదైంది. మండలవ్యాప్తంగా 30,563 ఓ టర్లకు గానూ 24,158 ఓట్లు పోల్ కాగా 79.04శాతం నమోదైంది. ఇందులో 15, 209మంది పురుషులకు 12,216 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 15,352 మంది మహిళలకు 11942 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. అత్యధికం గా మోట్లంపల్లి గ్రామంలో 88.48శాతం న మోదుకాగా, రెండోస్థానంలో తూంపల్లి 87.62శాతం నమోదైంది. అత్యల్పంగా ఆ త్మకూరు పట్టణంలోని పాత మున్సిపల్ కా ర్యాలయంలోని 216పోలింగ్ బూత్‌లో 65.90శాతం నమోదైంది. ఈ పోలింగ్ బూత్‌లో 10వవార్డు రాజవీధికి చెందిన ఓటర్లు ఓటుహక్కును వినియోగించారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్

ఆత్మకూరు, డిసెంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ శుక్రవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మండలం వ్యాప్తంగా 73.04ఓటింగ్ శాతం నమోదు కావడంపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఓటర్లందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 72.08 శాతం ఓటింగ్ నమోదు కావడంపై మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ప్రకటనలోహర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని 11 పోలింగ్ బూత్‌లలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కమిషనర్ నేతృత్వంలో పోలింగ్‌కేంద్రాల పర్యవేక్షణ సాగినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేందుకు సహకరించిన ఓటర్లు, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఆర్.రెడ్డి గెలుపుపై నాయకుల ధీమా

నారాయణపేటరూరల్, డిసెంబర్ 1: పేట మండలంలో గురువారం శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పేట మండలంలో 90 పోలింగ్ కేంద్రాలకు గాను 40,108 మంది పురుష ఓటర్లు ఉండగా 30,382 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. అలాగే 41,576 మంది మహిళ ఓటర్లకు గానూ 30,806 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. మొత్తం 81,686 మంది ఓటర్లకు గాను 61,189 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 74.91 శాతంగా పోలింగ్ నమోదు అయ్యింది. ఇద్దరు ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉండగా ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యర్థి ఎస్.ఆర్.రెడ్డికి మండలంలో 3 వేలకుపైగా , నియోజకవర్గంలో 15 వేలు పైచిలుకు మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియని యువకుడి మృతి

భూత్పూర్, డిసెంబర్1: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు శుక్రవారం మండలంలోని ఏవీఆర్ తండా సమీపంలో శ్రీశైలం బస్సు ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి 35ఏండ్లు ఉంటాయని, నల్లప్యాంట్, నల్లని టీ షర్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించినట్లు ఆయన తెలిపారు.